# ఆదిలాబాద్-మంచిర్యాల



సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 28
సెప్టెంబర్ 2024, పేజీలు 08


# మహనీయులు ఆచరించి చూపిన మార్గం ఆదర్శనీయం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 27, సూర్య మేజర్ న్యూస్ :**



మహనీయులు తాము ఆచరించి చూపిన సన్మార్గం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)



సబావాత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల చరిత్రను కాపాడుతూ వారి ఆశయాలను భావితరాలకు అందించాలని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని, మహనీయుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలువేరు సదానందం, నాయకులు గుండేటి యోగేశ్వర్, చిలగాని సుదర్శన్, గడ్డం సుధాకర్, బండి మల్లికార్జున్, దోమల రమేష్, టి.పి.సి.సి. జిల్లా అధ్యక్షుడు వేముల రమేష్, బి.సి. సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విమహనీయుల చరిత్రను భావితరాలకు అందిద్దాం

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**



మహనీయుల చరిత్రను కాపాడుతూ వారి ఆశయాలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, పద్మశాలి, బి.సి., ఇతర సంఘాల నాయకులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. బాపూజీ ఈ ప్రాంత వాసి కావడం సంతోషంగా ఉందని, జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించామని, బాపూజీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు



తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి మహనీయుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాలని అన్నారు.

ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, కొమురం భీం వంటి మహనీయులు ఆసిఫాబాద్ ప్రాంతవాసులు కావడం గర్వంగా ఉందని, ప్రజల కోసం సాగించిన పోరాటాలు సదాస్మరణీయమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేశారని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. వాంకిడి మండల కేంద్రంలో బాపూజీ పేరిట స్మృతి వనం, విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, పద్మశాలి సేవా సంఘం నాయకులు రాజయ్య, బి. సి. సంఘం నాయకులు రూప్ నార్ రమేష్, పి. ఎ. సి.ఎస్. అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు రేగుంట కేశవరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారు కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. వృద్ధాప్యంలో కూడా ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు అని అన్నారు. ఆయన ఆశయాలను మనమందరం ముందుకు తీసుకెళ్లాలన్నారు. భవిష్యత్తు తరాలకు కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి గొప్ప వ్యక్తుల చరిత్రను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతులు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, ఉద్యమకారుడిగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా కొండా లక్ష్మణ్ బాపూజీ తమ సేవలను అందించారని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఉన్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీపీఓ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, పరిశ్రమల శాఖ మేనేజర్ నరసింహారెడ్డి, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## - ఎంపిఓ రత్నాకర్ రావ్

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

మండల ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ఎంపిఓ రత్నాకర్ రావు అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాత ఎల్లపుర్, గోసంపల్లె, పాత తర్లపడ్ గ్రామాల్లో ఎంపీఓ రత్నాకర్ రావ్ పర్యటించి కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించారు. ప్రజలు అందరు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఇందులో ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# భూమి కబ్జా పై సమగ్ర విచారణ చేపట్టాలి

**కాగజ్ నగర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీం జిల్లా సిర్పూర్ నియోజకవర్గం లోని చింతల మానేపల్లి మండలంలోని ఆడ్ పల్లి గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 51 లో మోమిన బేగం పేరిట దాదాపు నాలుగు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఆ భూమి కొన్నేళ్లుగా వారు సాగు చేసుకుంటున్నారు .ఇటీవలే దళారులు, రెవెన్యూ అధికారులు కుమ్మక్కై ఇతరులను ఆ భూమిలో సాగు చేసే అవకాశాన్ని కల్పించేందుకు ప్రోత్సాహిస్తున్నారని బాధితులు ఆరోపించారు. ఈ విషయంలో తాము స్థానిక తహసీల్దార్ తో పాటు ఇతర అధికారును కలిసి ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక కాగజ్ నగర్ లో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ బాధితులు మోమిన బేగం,మోయిద్ షేక్,రబ్బాని తదితరులు వివరాలు వెల్లడించారు. ఈ విషయంలో తాము జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీలను సైతం కలిసి ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. రెవెన్యూశాఖ రికార్డుల ప్రకారం అట్టి భూమి మోమిన బేగం పేరిట నమోదు ఉందని, భూమికి సంబంధించిన అన్ని దస్తావేజులు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. అయితే భూమి కోసం ఆడ్ పెల్లి కి వెళ్లినప్పుడు కొందరు కబ్జాదారులు అడ్డుకోవడమే కాకుండా తమపై



దాడి కి వస్తున్నారని వాపోయారు.ఈ ప్రాంతంలో కబ్జాలు గణనీయంగా పెరుగుతున్నాయని, అన్ని దస్తావేజులు మా వద్ద ఉండి తాము భూ యజమానిగా రికార్డుల్లో ఉన్నప్పటికీ కొందరు అక్రమార్కులు దౌర్జన్యానికి దిగడం ఏమిటని వారు ప్రశ్నించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ భూమి కబ్జాపై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు జిల్లా పాలనాధికారికి వినతిపత్రం సమర్పించారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## నూతన అగ్నిమాపక శకటాన్ని ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించిన అగ్నిమాపక కేంద్ర అధికారి అశోక్

**ఇచ్చోడ సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో గల స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయం




లో శుక్రవారం నూతన అగ్ని మాపక శకటానికి ప్రత్యేక పూజలు చేసి శకటాన్ని ప్రారంభించిన ఇన్చార్జి ఫైర్ స్టేషన్ ఆఫీసర్ యం.అశోక్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చోడ ఫైర్ స్టేషన్ పరిధిలోని ఏడు మండలాలకు ఈ నూతన ఫైర్ ఇంజన్ ద్వారా సేవలందించడం జరుగుతుందని కావున ఏడు మండలాల ప్రజలు.. అత్యవసర పరిస్థితుల్లో, ప్రకృతి విపత్తు సమయాలలో అగ్ని ప్రమాదాల సమయాల్లో ఫైర్ ఆఫీసర్ నెంబర్ 87126 99215 కు గాని, ఫైర్ స్టేషన్ 87126 99214 నెంబర్కు గాని కాల్ చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో యు.దేవేందర్ లీడింగ్ ఫైర్ మేన్,ఎం.రవి.డి.ఓ.పి,ఫైర్ మేన్లు జి.విజయ్ కుమార్,ఆర్.రణధీర్, తది తరులు ఉన్నారు.

## కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న జర్నలిస్టుకు పలువురి పరామర్శ

**జన్నారం, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

కంటి శస్త్ర చికిత్స చేయించుకుని జన్నారం మండలం పొనగల్లో తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి నర్సయ్యను శుక్రవారం పలువురు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు అధికారులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్థానిక ఎమ్మార్వో రాజ మనోహర్ రెడ్డి జగిత్యాల పావని కంటి ఆసుపత్రిలోనే పరామర్శించగా స్థానిక తాజా మాజీ



జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్, పొనకల్ తాజా మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, బిజెపి మండల అధ్యక్షులు గుండవరపు మధుసూదన్ రావు, ఇంధన్ పల్లి ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ హఫీజుద్దీన్, జన్నారం తాజా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ రియాజుద్దీన్, నోముల రాజ్ కుమార్, పిల్లి మల్లయ్య, గుడ్ల రాజన్న, సహచర జర్నలిస్టుల సైతం వేరువేరుగా ఇంటికి వచ్చి పరామర్శించారు.

పర్యావరణ పర్యాటక వేడుకల్లో

## లింగంపల్లి కృష్ణ ఫోటోగ్రఫీ ప్రదర్శన

**తలమడుగు సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్ :**

ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని మావల హరిత వనంలో వైల్డ్ లైఫ్ ఫోటోగ్రఫీ ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో రెండు వందల వరకు పెద్ద ఎత్తున్న పక్షులు వన్యప్రాణుల ఫోటోలను ప్రదర్శనలో ఉంచారు. ఈ కార్యక్రమాన్ని ఎఫ్ ఆర్ ఓ గులాబ్ సింగ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఫోటోలను తిలకించి కృష్ణ పని తీరును



మెచ్చుకున్నారు.ఈసందర్భంగా గులాబ్ సింగ్ మాట్లాడుతూ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని వైల్డ్ లైఫ్ ఫోటోగ్రాఫర్ లింగంపల్లి కృష్ణ హరిత వనంలో ఈ ఫోటోగ్రఫీ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు. జిల్లాలో రెండు వందలకు పైగా వివిధ రకాల పక్షులతో పాటు వన్యప్రాణుల ఫోటోలు తీస్తూ వాటి అవశ్యకతను బయటి ప్రపంచానికి చాటి చెప్పడం నిజంగా అభినందనీయం అన్నారు. ఇటువంటి



కార్యక్రమాలు భవిష్యత్తులో పెద్ద ఎత్తున నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ఇబ్రహీం, బీట్ ఆఫీసర్ జోష్న, సిబ్బంది నారాయణ,గంగన్న,రాకేష్, బోజన్న, రాహుల్ పాల్గొన్నారు.



## అనాధ పిల్లలకు ఆర్థిక సాయం అందజేత

**సిరికొండ సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండకు చెందిన దాసరి శ్రీను రజిత మృతి చెందడంతో అనాధనైన పిల్లలు మేఘన రిశ్వాంత్ విషయం తెలుసుకున్న శ్రీ సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ తనవంతుగా పదివేల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిరికొండలో చేశారు వారికి రెండు నెలల సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారుఈ సందర్భంగా శ్రీ సాయి వైకుంఠ ట్రస్ట్ సంస్థ సభ్యులు మహేందర్ మాట్లాడుతూ అనాధలైన పిల్లలకు శ్రీ సాయి వైకుంఠ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10000 రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగిందని రెండు నెలల పాటు సరిపోయి



నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని దీనికి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ తన వంతుగా పేద పిల్లలకు ఏదో ఒక రూపంలో వారికి సాయపడతాయని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగిందని అన్నారు వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ అనాధ పిల్లల విషయాన్ని తెలుసుకొని జిల్లాలో కాకుండా తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ వివిధ జిల్లాలకు చెందిన పేద మరియు అనాధ పిల్లలకు తన వంతుగా ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని అన్నారు మేఘన రిశ్వాంత్ ఇద్దరు అనాధ అలవడం డాక్టర్ రవికిరణ్ యాదవ్ ఈ విషయాన్ని తెలుసుకుని చాలా బాధపడ్డారని అన్నారు పిల్లలకు ఇదే కాకుండా విద్య వైద్యం అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో వైకుంఠ ట్రస్ట్ సభ్యులు పోశాలు.రవి .రాజన్న. రాములు. మాజీ సర్పంచ్ పెంటన్న. బాలాజీ సిరికొండ గ్రామస్తులు స్వామి. రాజేష్. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ పర్పస్ వర్కర్లకు వైద్యం పరీక్షలు

**సిరికొండ సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండల కేంద్రంలోని శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు వైద్యం పరీక్షలు నిర్వహించారు వర్షాలతో అనేక రోగులు వస్తున్నయనని జాగ్రత్తగా ఉండాలని వైద్య పరిష్కా చేశారు ఈ కార్యక్రమంలో ఎంపిఓ సంతోష్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రటరీ అరుణ్ కుమార్, వైద్య సిబ్బంది మహేష్ గంగారం, సుశీల ఆశా వర్కర్లు జ్యోతి, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.



## ప్రజలకు అందుబాటులో ఉంటూ నీటిని సరఫరా చేయాలి -ఆర్ డబ్ల్యూఎస్ ఇఇ వెంకటేష్

**జన్నారం, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు మంచినీటిని సరఫరా చేయాలని మంచిర్యాల్ ఆర్ డబ్ల్యూఎస్ ఇఇ వెంకటేష్ కోరారు. నాలుగు రోజులపాటు జరగనున్న శిక్షణ తరగతులు శుక్రవారం జన్నారంలోని ఎంపీపీ సమావేశం మందిరంలో నిర్వహించారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఇఇ వెంకటేష్ 29 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న ఎంపీవో సిబ్బందికి ఇన్సూరెన్స్ చేయించడంతోపాటు మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్వహణ, మోటార్ రిపేర్ లపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహించి పరీక్షలు జరిపి మందులు అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, ఎంపీఓ జలంధర్, ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవకుడికి ఘనంగా సన్మానం

**కుబీర్,సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముధోల్ నియోజకవర్గం డైరెక్టర్ డాక్టర్ సాప పండరి మధ్యతరగతి



కుటుంబంలో పుట్టి,నిస్వార్ధంగా సమాజ సేవకు అంకితం అవుతూ ముందుకు వెళుతూ,గౌరవ డాక్టరేట్,నేషనల్ అచీవర్స్ అవార్డు అందుకోవడమే కాకుండా,గత కొద్ది రోజుల కిందట ప్రాచీన ఆలయమైన రెండవ పండరీపురంగా పిలిచే శ్రీ విఠలేశ్వర మందిరంలోని గణపతి ప్రసాదాన్ని వేలంపాటలో 60 వేల రూపాయలకు దక్కించుకొని కుబీర్ గ్రామంలోని గడపగడపకు అందించిన సందర్భంగా డాక్టర్ సాప పండరిని ఏపీ నగర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ గోరేకర్,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడెల్లు,ఉపాధ్యాయులు డి.రత్న,ఎం.మాయదేవి,గిరీనాథ్,దిలీప్,సుచరిత శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుముందు ఇంకా ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయాలని వారు తెలియజేశారు.

### ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**బెజ్జూర్,సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండలంలోని సలుగుపల్లిలో శుక్రవారం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం పలువురు ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు.నేటి సమాజం ఆ మహనీయుని స్ఫూర్తితో ముందుకు సాగాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం మండల అధ్యక్షుడు సామల తిరుపతి,ప్రధాన కార్యదర్శి కనుకుట్ల వెంకటేష్,సభ్యులు అవధూత సత్యనారాయణ,కొప్పుల దిలీప్,తేలే రాజేష్,భోగ విలాస్,పడాల సదాశివ్,కొంగ శంకర్,సామల వెంకటేష్ పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇంటి గోడ - తప్పిన ప్రమాదం

**కడెం,సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన బిరుదుల సురేష్ కు చెందిన పెంకుటిల్లు గోడ ఇటీవల కురిసిన వర్షాలకు తడిసి కూలిపోయింది. ఇంటి గోడ కూలిన సమయంలో ఇంట్లో అందరూ ఉన్నప్పటికీ ఎవరికి ఏమి కాకా పోవడంతో పెను ప్రమాదం తప్పింది అని కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. సురేష్ ది నిరుపేద కుటుంబం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని సురేష్ కుటుంబం ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



### రైతు వేదికలో

## పోషణ్ అభియాన్ పోషణ మాస కార్యక్రమం

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండల కేంద్రం సత్తనపల్లి గ్రామంలోని రైతు వేదిక



కార్యాలయంలో నిర్మల్ జిల్లా ఖానాపూర్ ప్రాజెక్టు లెవెల్ లో ఖానాపూర్, పెంబి, దస్తూరాబాద్ మరియు కడెం మండలాలకు సంబంధించిన అంగన్వాడి కేంద్రాల పరిధిలో పోషణ్ అభియాన్ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకాహారంనకు సంబంధించిన వాటిని



ప్రదర్శించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్య నారాయణ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహార విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని, ఇంటి భోజనం కంటే అంగన్వాడి కేంద్రాలలో పెట్టేటటువంటి భోజనం వల్లే పిల్లలు ఆరోగ్యంగా బలంగా అవుతారని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పెట్టేటటువంటి భోజనంలో పౌష్టికాహార విలువలు ఎక్కువగా ఉంటాయని, అంగన్వాడి సిబ్బంది అందిస్తున్నటువంటి సేవలు ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం, ప్రతిజ్ఞ కార్యక్రమం , అంగన్వాడీల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరిత , కౌన్సిలర్ నాయకులు జన్నారపు శంకర్ , నాయిని సంతోష్ , అమానుల్లా ఖాన్ , షబ్బీర్ పాషా , ఖానాపూర్ ఎంపీడీవో సునీత , పెంబి ఎంపీడీవో రమాకాంత్ , అధికారులు, ఐదు మండలాలకు చెందిన అంగన్వాడి టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

### పి. డి .ఎస్ .యు ఆధ్వర్యంలో

## కుల నిర్మూలనపై అవగాహన సదస్సు

**కడెం,సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

సత్యశోధకు సమాజ్ 152 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కడం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కుల వ్యవస్థ నిర్మూలపై పిడిఎస్యు ఆద్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం మాట్లాడుతూ 1872 వ సంవత్సరంలో సావిత్రిబాయి పూలే -జ్యోతిబాపూలే సత్యశోధకు సమాజ్ నీ స్థాపించారని తెలిపారు. ప్రజలందరూ సమానత్వం కోసం పోరాడాలని తెలిపారు . విద్యార్థులు ఐక్యమత్యంగా ఉండాలని అన్నారు. భారతదేశంలో మొట్టమొదటి ఉపాధ్యాయులు సావిత్రిబాయి పూలే- జ్యోతిబాపూలే లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.కుల వివక్ష, కుల నిర్మూలనకి వ్యతిరేకంగా ప్రజలు విద్యార్థులు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**జన్నారం, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ ఉద్యమకారుడు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో



ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రామ్మోహన్, ఆర్ఐ భానుచందర్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఆర్ బి ఎస్ కే ఆధ్వర్యంలో

## విద్యార్థులకు కంటి పరీక్షలు

**జన్నారం, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం కలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 6, 7, 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు మంచిర్యాల్ ఆర్బీఎస్ కె ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ బాల స్వస్త్ కార్యక్రమం జిల్లా ఇన్చార్జి




వైద్యులు గౌరీ శంకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి పరీక్షలు నిర్వహించి అవసరమున్న విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 221 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కట్ట రాజమౌళి, సీనియర్ ఉపాధ్యాయులు మురిమడుగుల రమేష్, అత్తి రాజేందర్, ఆర్.కవిత, బి.సాగర్, ఎం.నర్సయ్య, ముత్తే తిరుపతి, సింధు, జ్యోష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### నాగోబాను దర్శించుకున్న

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్

**ఇంద్రవెల్లి,,సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

కేస్లాపూర్ మెస్రం వంశీయుల ఆరాధ్య దైవమైన నాగోబాను తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ శారద శుక్రవారం దర్శించుకున్నారు.ముందుగా ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించి నాగోబా చిత్ర పటాని బహుకరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ చరిత్ర గురించి మెస్రం వంశీయుల పెద్దలతో అడిగి తెలుసుకున్నారు. తదనంతరం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బాలికలకు సమస్యలుంటే మహిళ కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.



సూర్య
శనివారం 28 సెప్టెంబర్ 2024

### తెలంగాణ ఉద్యమానికి
## ఊపిరి పోసింది కొండా లక్ష్మణ్ బాపూజీనే

**బోథ్, సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసింది కొండా లక్ష్మణ్ బాపూజీనేనని, కొండా లక్ష్మణ్ బాపూజీతో తనకు అవినాభావ సంబంధం ఉందని, భావసారూభ్యత కలిగిన వారసుడనని,సామాజిక వెలువేతకు,వెనుకబడిన వర్గాల ఐక్యతే కొండా లక్ష్మణ్ బాపూజీకి మనం అర్పించే నిజమైన నివాళి అని ముఖ్య అతిథిగా హాజరైన సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన గాందేయవాదంలోనే ఉంటూ, కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ప్రత్యేక తెలంగాణ కోసం 1969 నుండి ఉద్యమాన్ని ప్రారంభించారని, ప్రత్యేక తెలంగాణ కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసి జీవితం చివరి వరకు ఆచరణాత్మకంగా తెలంగాణ వాదం వైపు నిలబడ్డారని గుర్తు చేశారు, ఈ దేశంలో స్వతంత్ర కాలం నుంచి ప్రస్తుత తెలంగాణ ఉద్యమం వరకు ఐదు రకాల ఉద్యమాల్లో పాల్గొని విజయాలు సాధించారని అన్నారు. ఆయన స్ఫూర్తితోనే చట్టసభలే ప్రజా సమస్యల పరిష్కార కేంద్రాలుగా మార్చాలని చట్టసభల్లో నాయకులు పదవుల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికి ఎక్కువగా కృషి చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఆచరణాత్మకంగా దానిని నిరూపించి మంత్రివర్గంలో ఉన్నాడని, చేనేతలకు చిన్న తరహా పరిశ్రమలకు ఊతం ఇచ్చారని ఇది ఆయన గొప్పతనం అని పేర్కొన్నారు. తెలంగాణ గాంధీ గా పేరొందిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పే విధంగా ప్రభుత్వానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల కోరికను నివేదిస్తానని హామీ ఇచ్చారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ముందుగా వారి విగ్రహానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ నివాళు లర్పించి అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి హాజరయిన ఎమ్మెల్యేకి పద్మశాలి సభ్యులు శాలువతో సన్మానించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఏర్పాటు చేసిన సభలో గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ 1915 సెప్టెంబర్ 27న ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలో జన్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖులని, 1952లో ఆసిఫాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారన్నారు. నిఖార్సయిన తెలంగాణ వాదిగా ప్రత్యేక తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని తృణపాయంగా వదిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని తెలిపారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ మన ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు చెందినవాడై ఉండడం మనం గర్వపడాల్సిన విషయం అని అన్నారు.

### కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణలో బలరాం జాదవ్

కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని నేడు భోథ్ మండల కేంద్రంలో తెలంగాణరాష్ట్ర అధ్యాపకులసంఘం ప్రధానకార్యదర్శి బలరాం జాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బలరాం మాట్లాడుతు మన ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ( నేటి ఆసిఫాబాద్ జిల్లా) 1915 సెప్టెంబర్ 27 న పుట్టిన మహానుభావుడు కొండా లక్ష్మణ్ బాపూజీని,ఈయన నిరంకుశ నిజాం నవాబుకు వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమం చేపట్టిన ఉద్యమకారుడని అన్నారు. అంతే కాకుండా స్వాతంత్రోద్యమంలో పాల్గొని తెల్లదొరల పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం చేసారని అన్నారు. మూడు దశల ఉద్యమాల్లో పాల్గొన్న మన కొండా లక్ష్మణ్ బాపుజి 1952లో ఆసిఫాబాద్ నుండి శాసన సభ్యులుగా ఎన్నికైఉమ్మడి రాష్ట్రంలో కూడా తనకంటు ప్రత్యేక స్థానాన్ని ఏర్పర్చుకున్నారని అన్నారు. ఇలాంటి వారిని స్మరించుకోవాలని కొండా లక్ష్మణ్ బాపుజీ లాంటి వారు ఎక్కడో ఒకరు ఉంటారని అన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించండి

### - ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కుష్బు గుప్తా



**ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఐటిడిఎ పిఓ కుష్బు గుప్తా ఉపాధ్యాయులను ఆదేశించారు.శుక్రవారం ఇంద్రవెల్లి గ్రామం ఇంద్రవెల్లి మండలంలోని ఆశ్రమ పాఠశాలను పిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు . విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయుల అటెండెన్స్ మరియు స్టాక్



రిజిస్టార్లను పరిశీలించారు.ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల పచ్చి ఆకు కూరగాయల ఆహారాన్ని మరియు గుడ్లు, పాలు రాగి మాల్టా అందించాలన్నారు సూచించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలనీ అన్నారు. నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు భోదించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఔషధాల రిజిస్టార్ పరిశీలించి ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు.ఏవైనా మరమ్మతులు ఉంటే తమకి తెలియజేయాలనీ అన్నారు.వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అజ్మీరా సాంకేత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారులతో భోజనం చేస్తున్న మండల తాసిల్దార్

**తలమడుగు, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని నందిగావ్ గ్రామంలోని దిశా మోడల్ స్కూల్ అలాగే అర్లికే ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం మండల తాసిల్దార్ రాజమోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు మధ్యాహ్నం భోజనం, రిజిస్టర్ లు, రికార్డులు పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు వ్యాధుల పైన అప్రమత్తంగా ఉండాలని సరైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు ఏదైనా సమస్య టాటా స్టీల్ తీసుకురావాలని అన్నారు అనంతరం, చిన్నారులతో కలసి మెలిసి భోజనం చేయటంతో ఇబ్బందితో పాటు పిల్లలు సంతోషపడ్డారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ ఎంపీఓ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



### ప్రభుత్వ పాఠశాలలో
## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

**సోన్,సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

సోన్ మండలం సిద్దులకుంట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో తెలంగాణ తొలిదశ,మలిదశ ఉద్యమ కారుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం ఉపాధ్యాయులు ఆయన చేసిన సేవను



కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్ర శేఖర్ రావు,చంద్రశేఖర్ రెడ్డి,టి.నరేందర్,భూమా రెడ్డి,కడారి దశరథ్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి చేతుల మీదుగా గణిత పాఠ్యాంశం విడుదల.

**బోథ్,సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

కన్గుట్ట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు చిలుక సతీష్ రూపొందించిన సులభంగా టేబుల్స్ నేర్పడం ఎలా ? అనే గణిత పాఠ్యాంశమును బోథ్ మండల విద్యాధికారి ఇదాపు పోశెట్టి



యూట్యూబ్లో విడుదల చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ "సులభమైన పద్ధతిలో టేబుల్స్ నేర్పడం ఎలా ? అనే శీర్షికనా ఉపాధ్యాయుడు చిలుక సతీష్ రూపొందించిన పాఠ్యాంశం చాలా చాలా బాగుందని తెలిపారు.పిల్లలు తమంతట తామే టేబుల్స్ తయారు చేసుకునే గొప్ప పద్ధతిలో క్లాస్ రూపొందించిన చిలుక సతీష్ ను అభినందించారు.అలాగే పలు వినూత్న కార్యక్రమాలతో నిరంతరం ముందుకు పోతూ, విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దుతూ, ఈ రోజు పాఠ్యాంశాలు కార్యక్రమాన్ని ప్రతిరోజు విజయవంతంగా నిర్వహిస్తున్న చిలుక సతీష్ కృషిని కొనియాడారు.ఈ సందర్భంగా పాఠ్యాంశ నిర్మాత చిలుక సతీష్ మాట్లాడుతూ పిల్లలు సులభంగా తమంతట తామే టేబుల్స్ తయారు చేసుకునే విధానంలో క్లాస్ ను రూపొందించానాని, ఈ పద్ధతిలో పిల్లలు ఆసక్తితో నేర్చుకుంటారని తెలిపారు.నా యొక్క ఈ క్లాసును అందరికీ అందించాలనే ఉద్దేశంతో, ఈ విధంగా వీడియో రూపంలో గౌరవ మండల విద్యాధికారి పోశెట్టి సార్ గారి చేతుల మీదుగా యూట్యూబ్లో దేవాన్స్ స్టడీ సర్కిల్ లో విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైతే ఈ పద్ధతి బాగుందని అనిపిస్తుందో వారు ఈ పద్ధతిలో పిల్లలకు టేబుల్స్ నేర్పాలని కోరారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్గుట్ట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాకేష్ కుమార్, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మహేందర్, సుబ్బారెడ్డి, వెంకటరమణ ,ప్రహ్లాద్, రవీందర్, అలాగే మౌనిక మేడం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**శ్రీరాంపూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను, శుక్రవారం మున్సిపల్ కమిషనర్ చిట్యాల సతీష్, చైర్మన్ సుర్మిళ్ళ వేణు, కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసినారు, ఈ కార్యక్రమంలో ఆర్ఓ శ్రీనివాస్, మున్సిపల్ స్టాఫ్, వార్డు ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.


### కవ్వాల్ అభయారణ్యం పరిధిలో

## నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతనిధి,సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యం పరిధిలో వన్యప్రాణి సంరక్షణ, అటవీ నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో కల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా




అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ లతో కలిసి దండేపల్లి, జన్నారం మండలాల తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో అభయారణ్యం పరిధిలో నిబంధనల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని కవ్వాల్ అభయారణ్యం పరిధిలో వన్యప్రాణి సంరక్షణ, అటవీ నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ప్రాంతంలో నిషేధిత, అక్రమ వ్యాపారాలు, ఆక్రమిత నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షించాలని, పెద్ద మొత్తంలో కోళ్లు, గొర్రెల పెంపకం, నిర్మాణాలకు తప్పనిసరిగా అనుమతి పొందాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 అభయారణ్యాల చుట్టూ బఫర్ జోన్ పరిధి విధించడం జరుగుతుందని, 2012లో టైగర్ రిజర్వు నోటిఫై చేయడం జరిగిందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీసం 1 కిలోమీటర్ పరిధి వరకు ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటు చేయాలని, పర్యావరణ పరిరక్షణ చట్టం ప్రకారం 10 కిలోమీటర్ల రేడియస్ జోన్ ఏర్పాటు చేయవలసి ఉంటుందని, ఒకవేళ ఏర్పాటు చేయనట్లయితే డిఫాల్ట్ గా 10 కిలోమీటర్ల మేర జోన్ పరిధి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జన్నారం మండలంలోని చింతగూడ, ఇంధనపల్లి, బటుగూడ చింతపల్లి, పోనకల్, దేవునిగూడ, జన్నారం, కొత్తపేట, కవ్వాల్, వెంకటాపురం, మురిమడుగు, కలమడుగు, సింగరాయపెట్, తపాల్ పూర్, రోటి గూడ, మహమ్మదాబాద్, మల్యాల్ గ్రామాలు వస్తాయని, దండేపల్లి మండలంలోని తానిమడుగు, దండేపల్లి, పాత మామిడిపల్లి, మామిడిపల్లి, లింగాపూర్, మాకులపేట, రాజగూడ గ్రామాలు వస్తాయని తెలిపారు. ఈ గ్రామాలలో నిషేధిత వ్యాపార కార్యక్రమాలు, మైనింగ్, కాలుష్యకారక, రసాయన పరిశ్రమలు, కమర్షియల్ ఫిషింగ్, సాలిడ్ వేస్ట్, బయో మెడికల్ వేస్ట్, ఇసుక త్రవ్వకాలు లాంటివి జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎకో సెన్సిటివ్ జోన్ సంబంధిత మ్యాప్ రూపొందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో జరిగే కార్యక్రమాలు కమిటీ పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ కలిసిన కాంగ్రెస్ శ్రేణులు

**తలమడుగు సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని సుంకిడి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద గారిని మర్యాదపూర్వకంగ కలిసి సన్మానించిన మాజీ జెడ్పిటిసిలు గోక గణేష్ రెడ్డి ,బొల్లారపు బాబన్న, మాజీ ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మండల నాయకులు వెంకన్న యాదవ్, కే ప్రతాప్, విలాస్ యాదవ్, నారాయణ ,రామచంద్ర దేశ్ముఖ, రాజమల్లు, పొచ్చన్న తదితరులు ఉన్నారు.



### వయోవృద్ధుల సంక్షేమ చట్టాలను

## పకడ్బందీగా అమలు చేయాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 27 సెప్టెంబరు సూర్య మేజర్ న్యూస్**

వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న




వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో జిల్లా మహిళ, శిశు , వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాకథాన్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, వయోవృద్ధుల సంక్షేమ, సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సి డి పి ఓ లు, అంగన్వాడి ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

**భైంసా టౌన్,సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే.రఘునాథ్ మాట్లాడుతూ కొత్త ప్రదేశాలు సందర్శించడం వల్ల విద్యార్థులలో వినోదం,విజ్ఞానం,మానసిక వికాసం పెంపొందుతుందని కావున జీవితంలో ప్రతిఒక్కరూ నూతన ప్రదేశాలు సందర్శించాలని తెలిపారు.అనంతరం చరిత్ర విభాగ ప్రొఫెసర్ డాక్టర్ పి.జి.రెడ్డి మాట్లాడుతూ"యునైటెడ్ నేషన్స్ వరల్డ్ టూరిజం ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27,1980వ సంవత్సరం నుండి ప్రపంచ పర్యాటక దినోత్సవం ప్రారంభం అయిందని,ఈ దినోత్సవం ప్రారంభం కావడానికి నైజీరియా దేశానికి చెందిన ప్రపంచ పర్యాటక దినోత్సవ పితామహుడుగా పేరు పొందిన 'ఇగ్నేషియస్ అమదువా అటీగ్బి"ఎంతో కృషి చేశాడనీ అన్నారు.అందువల్లనే ప్రతి ఏటా సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకుంటున్నమని తెలియజేశారు.పర్యాటక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రపంచంలోని వివిధ దేశాల ప్రజలను ఏకం చేయడం,పర్యాటక ప్రాముఖ్యతను తెలియజేయడం అని తెలిపారు.అలాగే కళాశాలలో టూరిజం క్లబ్ ల ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలన సీనియర్ ఆచార్యులు డాక్టర్ జె.భీమారావ్,కోఆర్డినేటర్ యు.రవికుమార్,అధ్యాపకులు డాక్టర్ ఎం.శంకర్,డాక్టర్ జాదవ్ ఓంప్రకాష్,విద్యార్థులు పాల్గొన్నారు.




### వయోవృద్ధుల సంరక్షణపై ప్రత్యేక చర్యలు

### - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావాత్ మోతిలాల్

**మంచిర్యాల,సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్ :**

వృద్ధుల సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావాత్ మోతిలాల్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఓవర్



బ్రిడ్జి నుండి ముఖరం చౌరస్తా వరకు చేపట్టిన వాకథాన్ ర్యాలీని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, వయోవృద్ధుల సంక్షేమ చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. రేష్మ, చందన, రెస్పాన్స్ ఆఫీసర్ ఎండీ.ఫర్హానా బేగం, డి. హెచ్. ఈ. డబ్ల్యూ. సమన్వయకర్త సౌజన్య, పోషణ్ అభియాన్ బృంద ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి

**ముధోల్,27సెప్టెంబర్,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లో మార్కండేయ మందిరంలో శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగామండల గౌరవ అధ్యక్షులు నారాయణ, జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కోక్కేల గంగాధర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ మన తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ సాధన కొరకు అహర్నిశలు కృషి చేసినారు. తెలంగాణ కొరకు



నిండు సభలోని తనమంత్రి పదవిని త్యాగం చేసిన వీరుడు. బాపూజీ మన ఉమ్మడి జిల్లా వాసి కావడం గర్వకారనం మన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి జిల్లా ఉపాధ్యక్షులు గణేష్,పోతన్న ,కే.నర్సయ్య చందు ,గంగాధర్ సురేందర్, సాయినాథ్, ముధోల్ పద్మశాలి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ సేవలు మరువలేనివి

**వాంకిడి సెప్టెంబర్ 27.సూర్య మేజర్ న్యూస్.**

ఆచార్య లక్ష్మణ్ బాపూజీ సేవలు మరువ లేవని లక్ష్మణ్ సేవా సదన్ ట్రస్ట్ చైర్మన్ గాదే అవినాష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లో బాపూజీ 109 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ట్రస్ట్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడిగా, స్వాతంత్ర సమరయోధుడిగా ఆయన చేసిన పోరాటాలు ఆదర్శప్రాయం అన్నారు. వాంకిడి లో ఆయన స్థాపించిన ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షుడు గాదె ప్రవీణ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ, ట్రస్ట్ అధ్యక్షులు అశోక్ మాహుల్కర్, కార్యదర్శి మడవి డెవలప్ రావు, నాయకులు చంద్రశేఖర్, దుర్గం ప్రశాంత్, దీపక్ ముండే, జమాల్పూర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లిలో ఎమ్మెల్యే ఏ ఒక్కరోజైనా నిద్ర చేశారా..?

**- పది నెలల్లో బెల్లంపల్లికి ఎమ్మెల్యే ఏం చేశారో చూపించాలి - బిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన నిధులను తాము తెచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నారు.- మున్సిపల్ చైర్పర్సన్ కూరగాయల మార్కెట్ కు వెంకటస్వామి పేరు పెట్టాలనడం విడ్డూరం - బెల్లంపల్లి ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారు - మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఎమ్మెల్యేగా ప్రజలను నమ్మించి బాండ్ పేపర్ పై నేను నా కుటుంబం ఇక్కడే ఉంటామని చెప్పి గెలిచిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఒక్కరోజైనా నిద్ర చేశారా అని మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ శుక్రవారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎద్దేవా చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన నిధులను తాము తెచ్చామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో అమృత్ 2.0 పథకం 60 కోట్లతో సెప్టెంబర్ 2023 లోనే మంజూరు అయిందని, వెంటనే ఎన్నికలు రావడంతో కొంచెం ఆలస్యం కావడంతో దానిని పది నెలలు ఆలస్యం చేసి వారికి నచ్చిన కాంట్రాక్టర్ ఇప్పించి మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం జరుగుతుందన్నారు. బెల్లంపల్లి పట్టణంలో 17 కోట్లతో పెద్ద టిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రి నిర్మించడం జరిగిందని, కానీ ఆసుపత్రికి ఎన్నికలు రాకపోవడంతో వంద పడకల ఆసుపత్రి అప్గ్రేడ్ కాలేదని, వీలైతే అది తీసుకొచ్చి ప్రయత్నం చేయాలని, నియోజకవర్గంలో ప్రజలంతా డెంగ్యూ జ్వరాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో లక్షల రూపాయలు అప్పులు చేస్తి ఖర్చులు పెడుతున్నారని వారి కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని విభాగాల డాక్టర్లను తీసుకువచ్చి సరైన వైద్యం అందించాలని పేర్కొన్నారు.అంతేకాకుండా గత ప్రభుత్వంలోనే కూరగాయల మార్కెట్ నిర్మాణం పూర్తయిందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రారంభించడానికి స్వాగతిస్తున్నామని, కానీ తామే చేసామని చెప్పుకోవడం ప్రజలు నమ్మొద్దని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే వినోద్ బాండ్ పేపర్ పై రాసి నేను నా కుటుంబం ఇక్కడే ఉంటామని చెప్పి ప్రజలను మోసం చేశారని, మొన్న జరిగిన సమావేశంలో నేను నెలకు ఐదు రోజులు మాత్రమే వస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ బిక్షతో మున్సిపల్ చైర్మన్ అయినా జక్కుల శ్వేత, ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజే కాంగ్రెస్లో చేరడం, కూరగాయల మార్కెట్ ప్రారంభోత్సవంలో మార్కెట్కు దివంగత వెంకట స్వామి పేరు పెట్టాలని అనడం సిగ్గుచేటని మండిపడ్డారు.




**- పేరుకే ఆరు గ్యారెంటీలు**
**- ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు పెట్టిస్తామని కాంగ్రెస్ నాయకులు మోసం చేస్తున్నారు. - బి ఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ.**

కాంగ్రెస్ ప్రభుత్వం పేరుకి ఆరు గ్యారంటీలని చెప్పడం తప్ప ప్రజలకు ఉపయోగపడేది ఏమీ లేదని టిఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనేటి సత్యనారాయణ అన్నారు. గృహ జ్యోతి పేరుతో కొందరికి మాత్రమే లబ్ది జరుగుతుందని, చాలామందికి డబ్బులు పడడం లేదని, కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ గత ప్రభుత్వం లాగా ఇస్తుందని తులం బంగారం ఎక్కడ పోయిందని ప్రశ్నించారు. బెల్లంపల్లి పట్టణంలోని వంద పడకల ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు పెట్టిస్తామని కొందరు కాంగ్రెస్ నాయకులు ఎంతో మంది డబ్బులు తీసుకున్నారని, మోసపోయిన వారంతా వారి ఇండ్ల చుట్టూ తిరగడం జరుగుతుందని, బెల్లంపల్లి పట్టణంలో భూకబ్జాలు పెరిగిపోయాయని కాంగ్రెస్ నాయకుల చిట్టా మా వద్ద ఉందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు వాజీద్, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ అలీ భాయ్, 15వ వార్డు అధ్యక్షుడు చంద్రశేఖర్, రెండో వార్డ్ అధ్యక్షుడు సబ్బని అరుణ్ కుమార్, 16వ వార్డు అధ్యక్షుడు మద్దెల గోపి, బిఆర్ఎస్ నాయకులు మహేష్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సేంద్రియ వ్యవసాయం పై దృష్టి సాధించాలి - చిరు ధాన్యాలను పండించాలి - రసాయన మందులు,ఎరువులు,వాడకాలను పూర్తిగా మానేయాలి - ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**




రైతులు తమ పంట పొలాలలో సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని,తద్వారా భూసారం పెరుగుతుందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో గల రైతు వేదిక భవనంలో ఐకార్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కిసాన్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా వ్యవసాయ పనిముట్ల



స్టాళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.అంతరించిపోతున్న పంటలను రైతులు మళ్లీ పండించాలన్నారు.శాస్త్రవేత్తలు గ్రామీణ ప్రాంతాలలో గల రైతులకు పంట సాగు విధానంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు.వారంలో కనీసం రోజుల పాటు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతి ఒక్కరూ తినాలని సూచించారు. రక్తహీనతను అరికట్టేందుకు ఇప్పపువ్వు లడ్డు ఎంతో శ్రేయసకరమన్నారు.రసాయనాల వాడకం వల్ల భూసారం తగ్గి పంటలు సరిగా పడడం లేదని అన్నారు.మనం తినే తిండి విషంతో సమానమని,రసాయనాల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలన్నారు. మానవాళి తప్పిదం వల్ల ఓజోన్ పొరా దెబ్బతిని మానవ మనుగడకు ప్రమాదకరంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు.అసెంబ్లీలో ప్రస్తావన చేస్తామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వ సంస్థలకు, ఎన్జీవోలకు చేయూతనందించి రైతులకు మేలు చేస్తామన్నారు. శాస్త్రవేత్తలు రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ పంటలు పండించే విధానాన్ని - ఎరువుల వాడక పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐకార్ శాస్త్రవేత్తలు డా. వికే సింగ్, మనోరంజన్, నర్సింహులు, సంజీవ్ రెడ్డి, శ్రీధర్, భారత్ కుమార్, అశోక్, ఆశిష్ రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య, నారాయణ విద్యాసంస్థలు స్కాలర్షిప్ టెస్టులంటు విద్యార్థులను మోసం చేస్తున్నాయి

**- ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు అల్లి సాగర్**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్:**



చైతన్య ,నారాయణ విద్యాసంస్థలు ప్రతి సంవత్సరం కూడా స్కోర్, టాలెంట్ స్కాలర్షిప్పంటు వేల సంఖ్యలో విద్యార్థులతో రిజిస్ట్రేషన్లు ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు విద్యార్థులను మోసం చేస్తూ వారి వద్ద నుండి ఎంట్రన్స్ ల కోసం అంటూ దీనిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు స్కాలర్షిప్ ఇస్తామంటూ విద్యార్థులను వారిదండ్రులను తల్లిదండ్రులను వారికి ఆశ చూపి మోసం చేస్తున్నాయి కానీ ఇప్పటివరకు ఇప్పటివరకు ఎంతమంది విద్యార్థులకు ఈ టెస్టుల ద్వారా స్కాలర్షిప్ ఇవ్వడం జరిగిందో ఒక స్పష్టమైనటువంటి వివరాలు అటు విద్యాశాఖ దగ్గర గాని, ఎటు పాఠశాల కళాశాల మేనేజ్మెంట్ల దగ్గర గాని ఎక్కడ కూడా ఉండవు.. ఎంతమంది విద్యార్థులు అప్లై చేసుకున్నారు వారి వద్ద నుంచి ఎంత రిజిస్ట్రేషన్ ఫీజులు వసూలు చేశారన్నటువంటి వివరాలు కూడా ఆయా విద్యాశాఖ అధికారుల దగ్గర కానీ, ఆయా యాజమాన్ పాఠశాల, కళాశాల యాజమాన్యం దగ్గర కూడా లేదు ఇలా విద్యార్థులను 100 కోట్లు 1000 కోట్లు స్కాలర్షిప్ అంటూ ఇలా విద్యార్థుల తల్లిదండ్రులను విద్యార్థులను రకరకాల పేర్లు పెట్టి వారిని ఆశ చూపించి దాని ఆసరాగా చేసుకుని వారి డేటాను సేకరించి ప్రతిభ చూపిన విద్యార్థులను తమ విద్యాసంస్థలలో అడ్మిషన్లు తీసుకొని ఎంతో కొంత ఫీజు రాయితీ ఇచ్చి విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నా చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా 100 కోట్లు 1000 కోట్లు స్కాలర్షిప్ టెస్టులంటూ నిర్వహిస్తున్న స్కోర్, స్కాలర్షిప్ టెస్ట్ వెంటనే ఆపివేయాలని లేనటువంటి పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం అన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకై

# కళాశాలలో అవగాహన సదస్సు

**భైంసా టౌన్,సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ ఆదేశానుసారం భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ముధోల్ నియోజకవర్గం డైరెక్టర్ డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకు సాగినట్లయితే భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో స్థిరపడతారని తెలిపారు.అనంతరం ముధోల్ నియోజకవర్గ వైస్ చైర్మన్ పెంటాజి విద్యార్థులకు మ్యూజిక్,మ్యాజిక్ ద్వారా విద్యార్థులకు తాము కావాలనుకున్న వృత్తులపై ఇప్పటినుండి కష్టపడి చదువుతూ పట్టు బిగించినట్లయితే అనుకున్న లక్ష్యాలను అధిగమిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సాయినాథ్, అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.




## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య.

**వాంకిడి సెప్టెంబర్ 27.సూర్య మేజర్ న్యూస్.**

మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి గడ్డి మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వాంకిడి మండలంలో శుక్రవారం సాయంత్రం 5గంటలకు చోటు చేసుకుంది.వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. వాంకిడి మండల కేంద్రానికి చెందిన హీవ్రే నాందేవ్ ( 54) అనే వ్యక్తి గత సంవత్సరం నుండి పక్షవాతం లక్షణాలతో బాధపడుతూ ఉండేవాడు.. దాంతో తీవ్ర మనోవేదనకు గురై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు.

# బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్ర స్థాయి గుర్తింపు

**- ఎస్ హెచ్ ఓ ను అభినందించిన టీబీఎస్ఎస్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు మోతే రాజలింగం**

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు రాష్ట్రస్థాయి గుర్తింపు దక్కింది. పోలీస్ శాఖ నిర్వహించిన సర్వేలో బెస్ట్ సిటిజన్ సర్వీసెస్ విభాగంలో రాష్ట్రంలో మూడు ర్యాంక్ దక్కించుకుంది. పౌరులకు సత్వర సేవలు, పరిష్కారానికి మేలైన చర్యలు తీసుకుంటున్న ఉత్తమ పోలీస్ స్టేషన్ల ఎంపిక ప్రక్రియను ఇటీవల పోలీస్ శాఖ చేపట్టింది. ఇందుకోసం ఆన్లైన్ ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. ప్రజలు ఇచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా బెస్ట్ సిటిజన్ సర్వీసెస్ విభాగంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బెల్లంపల్లి వన్ టౌన్ కు మూడో ర్యాంక్ సాధించింది. ఇందుకుగాను రామకృష్ణాపూర్ పట్నాలకు చెందిన న్యాయవాది, తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర




అధ్యక్షుడు రాజలింగు మోతె శుక్రవారం టౌన్ ఎస్ హెచ్ ఓ దేవయ్యను ఆయన కార్యాలయంలో కలిశారు. రాష్ట్రస్థాయి గుర్తింపు వచ్చేలా పౌరులకు సత్వల సేవలు అందించి, బాధితుల సమస్యల పరిష్కారాలకు మేలైన చర్యలు తీసుకున్న ఎస్ హెచ్ ఓ దేవయ్యకు రాజలింగు అభినందనలు తెలియజేసి, అనంతరం ఆయనను సన్మానించారు.

# ఎమ్మెల్సీగా గెలిపించండి...సేవకుడిలా పని చేస్తా

**- ప్రజా సేవకే రాజకీయాల్లోకి... ఆదరించి - అవకాశం ఇవ్వండి - విద్యా రంగ సమస్యలపై నిరంతరం పోరాడుతా - హెల్త్ కార్డులు కార్డులమంజూరి కోసం కృషి చేస్తాలి - భారీ ఎత్తున సభ్యత్వ నమోదు చేపట్టాలి - ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి**

**మంచిర్యాల ప్రతినిధి, సెప్టెంబర్27, సూర్య మేజర్ న్యూస్**

రానున్న కరీంనగర్- నిజామాబాద్ -అదిలాబాద్ -మెదక్ పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. పలు ప్రైవేటు, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలతో పాటు, బార్ అసోసియేషన్ సమావేశమాయ్యారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ప్రకటించాలని కోరారు.. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 34 సంవత్సరాలు తాను విద్యారంగంలో విశిష్ట సేవలు అందించడంతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించడం జరిగిందని అన్నారు. విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని, ఉద్యోగులు నిరుద్యోగులు పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే ఉద్యోగుల నిరుద్యోగుల పట్టభద్రుల సమస్యలపై కృషి చేస్తానని వెల్లడించారు.. ప్రజాసేవ చేయడానికి తను మంచి ఆలోచనతో రాజకీయాల్లోకి వస్తున్నట్టు వెల్లడించారు. తనకు ఒకసారి అవకాశంకల్పించి ఆధారిస్తే విద్యారంగ సమస్యలపై మండలిలో గలమేత్తుతనని పునరుద్ఘాటించారు. పట్టభద్రుల ఓట్లతో గెలిచిన రాజకీయ నాయకులు వారి సమస్యలు గాలికి వదిలేసారని వారిని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్య అధికంగా ఉందని



నిరుద్యోగులంతా నిరాశ నిస్పహలతో ఇబ్బందులు వేరుకుంటున్నారని.. డిగ్రీలు, పీజీ లు బీఈడీలు., ఎంఈడీలు చేసిన ఉద్యోగాలు రావడంలేదని 1998 డిఎస్సి వాళ్ళు కూడా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని వారి కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేయిస్తానని అన్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే హెల్త్ కార్డుల మంజూరు కోసం కృషి చేస్తానని అన్నారు.. జిల్లా కేంద్రంలోని. మంచిర్యాల కోర్టు అద్దె భవనంలో ఉందని కోర్టులో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమానులు 3సంవత్సరాలనుండి స్కాలర్షిప్ బకాయలు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని.. విద్యాశాఖలో చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయని డిప్యూటీ డిఈఓలు ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.. విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని యూనివర్సిటీలో ఇంకా బ్లాక్ బోర్డులపైనే పాఠాలు చెబుతున్నారని ప్రతి ఒక్క ప్రొఫెసర్ కు ఒక ల్యాప్ టాప్ అవసరం ఉందని అన్నారు. గత ఎన్నికల్లో 1లక్ష ,97 వేల ఓట్లకు కేవలం 1లక్ష 7వేల మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు... రాను రాను పట్టభద్రులకు ఎమ్మెల్సీ ఓట్ల పై నమ్మకం రావడం లేదని అన్నారు ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని ఈనెల 30 నుండి సభ్యత్వ నమోదు ప్రారంభమై నవంబర్ 6 వరకు పూర్తవుతుందని అన్నారు.

## మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డిని పరామర్శించిన మాజీ మండల అధ్యక్షుడు వి.సత్యనారాయణ గౌడ్

**సారంగాపూర్ సెప్టెంబర్ 27 సూర్య మేజర్ న్యూస్**

దిలావర్ పూర్ మండలం గుండంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తక్కల్ల కిషన్ రెడ్డిని శుక్రవారం నిర్మల్ ఉమ్మడి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు, భాజపా నాయకుడు వి. సత్యనారాయణ గౌడ్ పరామర్శించారు... కిషన్ రెడ్డి అత్తమ్మ శతాధిక వృద్ధురాలు సామ భోజవ్వ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సత్యనారాయణ గౌడ్ వెంట దిలావర్పూర్ జెడ్పీటిసి మాజీ సభ్యుడు తక్కల్ల రమణారెడ్డి, బిజెపి నాయకులు వెంకట్ రామ్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు గ్రామస్తుల విన్నపం

**భైంసా రూరల్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం ఎగ్గం గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ను కలిసి గ్రామంలో ఉన్న సమస్యల గురించి చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిజెపి నాయకులు మహేందర్, మాజీ వైస్ ఎంపీపి గంగాధర్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## కలెక్టర్‌ను తప్పుదారి పట్టిస్తున్నదేవరూ ?

**- ఎఫ్ టీ ఎల్ గుర్తించకుండానే నోటీసులివ్వాలంటున్నా ఇరిగేషన్ -రెవెన్యూ పై నెపం మోపే ప్రయత్నం - ఎఫ్ టీ ఎల్ మాయంలో ఇరిగేషన్ పాత్రపై అనుమానాలు?**

**- ఇరిగేషన్ పై మండిపడ్డ కలెక్టర్ కుమార్ దీపక్**

**లక్షెట్టిపేట, సెప్టెంబర్, 27, సూర్య మేజర్ న్యూస్**

సాక్షత్తూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ నే ఇరిగేషన్ శాఖ తప్పు దోవ పట్టిస్తున్నదా అంటే? అవుననే చెప్పవచ్చు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా దాడులు చెరువులు చెరపట్టిన వారి గుండెల్లో దడ పుట్టిస్తున్న తరుణంలో పలు మండల్లాల్లోని చెరువుల ఎఫ్ టీ ఎల్ ను



గుర్తించాల్సిన ఇరిగేషన్ అధికారులు విధులు విస్మరించి కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. చెరువు కబ్జాలపై నోటీసులు జారీ చేయాలని రెవెన్యూ శాఖ పై ఇరిగేషన్ శాఖ నెపం మోపడంతో నిజాలు వెలుగు చూడటం లేదు. ఎఫ్ టీ ఎల్ హద్దులు గుర్తించకుండా నోటీసులు ఎలా ఇవ్వాలో అర్థం కావడం లేద%శీ%టోంది రెవెన్యూ శాఖ. తాజాగా లక్షెట్టిపేట మండలంలోని ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్ హద్దులు నిర్ధారణ చేయకుండా ఇరిగేషన్ డీ ఈ కార్యాలయం నుంచి తహసీల్దార్ కు పలు సర్వే నెంబర్లకు నోటీసులివ్వాలని లేఖ పంపడం వివాదాస్పదంగా మారింది. శుక్రవారం ఆకస్మిక తనిఖీకి వచ్చిన కలెక్టర్ కుమార్ దీపక్ కు తహసీల్దార్ దిలీప్ కుమార్ ఇరిగేషన్ శాఖ నోటీసుల నిర్వాకం గురించి వివరించగా, స్పందించిన కలెక్టర్ వెంటనే ఇరిగేషన్ అధికారులను పూర్తి వివరాలతో తనను కలువాలని అదేవిధంగా దసరా సెలవుల అనంతరం ఇరిగేషన్, రెవెన్యూ, ల్యాండ్ సర్వే మున్సిపల్ శాఖలతో కమిటీ వేసి ఇటిక్యాల చెరువు ఎఫ్ టీ ఎల్ హద్దులు నిర్ణయిస్తామని మీడియాకు తెలిపారు.

### కోర్ట్ ఆదేశాలను పట్టించుకోని ఇరిగేషన్

ఆక్రమణ దారులు మట్టిపోసి చెరువుల ఎఫ్ టీ ఎల్ హద్దులు మాయం చేస్తుంటే ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇటిక్యాల చెరువులో మట్టిపోసి ఎఫ్ టీ ఎల్ హద్దులు మాయం అవుతున్నప్పుడు ఇరిగేషన్ అధికారుల ఏం చేస్తున్నారనే ప్రశ్న తలెత్తుతున్నది? పిటిషనర్ లకు కోర్టు ఆదేశాల ప్రకారం, వివాదాస్పద భూముల్లో ఎలాంటి మట్టి నింపరాదనీ, పనులు చేయరాదనీ స్పష్టంగా ఉన్నప్పటికీ వారి పనులను ఇరిగేషన్ శాఖ ఎందుకు 'మామూలు'గా తీసుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. కోర్ట్ ఆదేశాలను ఇరిగేషన్ శాఖ దిక్కరిస్తూ పైగా పిటిషనర్లు కోర్టుకు వెళ్లారు కాబట్టి మేము ఏం చేయలేము అంటూ వత్తాసు పలుకుతున్నారు. ఫిర్యాదులు అందితే కానీ చర్యలు చేపట్టకుండా 'మామూలుగా' తీసుకుంటున్న ఇరిగేషన్ అధికారులు లంచాలకు మరిగి చెరువు కబ్జాలను అడ్డుకోవడం లేదనే ప్రచారం ఉంది.

### ఏ ఈ గౌతమ్ ..కేసులు ఏమైనవి?

ఈ నెలలో ఎఫ్ టీ ఎల్ లో మట్టి పోసి ప్లాట్స్ చేసిన కొందరు రియల్ వ్యాపారులపై కేసులు పెడుతున్నట్లు మీడియా ముందు వెల్లడించిన ఇరిగేషన్ ఏ ఈ కంసాలి గౌతమ్ నేటి వరకు ఒక్క కేసు కూడా నమోదు అయ్యేలా చర్యలు చేపట్టకపోవడంతో అధికారులు కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారనేది అర్థం అవుతుంది. 2017 నుంచి ఇప్పటి వరకు ఇరిగేషన్ అధికారులు ఎఫ్ టీ ఎల్ హద్దులు ఎందుకు నిర్ధారించడం లేదో వారికే తెలియాలి. గతంలో స్థానిక పోలీసులు, రెవెన్యూ అధికారుల సమక్షంలో ఎఫ్ టీ ఎల్ హద్దులు వేస్తున్నట్లు హడావిడి చేసి అందినకాడికి దోచుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. తూ... తూ మంత్రంగా సర్వే చేయడం కబ్జాదారులతో కుమ్మక్కు అవ్వడం ఇరిగేషన్ అధికారులకే సాధ్యమని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇరిగేషన్ అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా చెరువు ఆక్రమణను పక్క దారి పట్టిస్తున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి ఇరిగేషన్ ఈ ఈ చెరువు ఆక్రమణదారులకు తహసీల్దార్ నోటీసులివ్వాలని లేఖ రాయాల్సి ఉండగా డీ ఈ స్థాయి అధికారి తహసీల్దార్‌కు లేఖ రాయడం ఇరిగేషన్ శాఖ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జీఎం జి దేవేందర్



ముఖ్యఅతిథిగా హాజరై కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు నివాళులర్పించారు. అనంతరం జీఎం మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప నాయకుడని, తెలంగాణ జాతిపిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు. భారత స్వాతంత్రోద్యమం నిజాం నిరంకుశ వ్యతిరేక సామాజిక ఉద్యమాలు మొదలుకుని నేడు తెలంగాణ పోరాటం వరకు పోరాటమే తన జీవితంగా పయనించారని, 1952 లో అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై డిప్యూటీ స్పీకర్ గా పనిచేసి ప్రజాసేవలో రాణించారని తెలిపారు. తాను పుట్టిన జన్మభూమి రుణం తీర్చుకునేందుకు 2010 వాంకిడి లో లక్ష్మణ్ సేవాసదన్ స్వచ్ఛంద సంస్థను స్థాపించారని. అలాగే తెలంగాణ కోసం తన సర్వస్వాన్ని ధారపోసారని, వృద్ధాప్యంలో కిరాయి ఇంట్లో ఉన్నారంటే వారి గొప్పతనాన్ని అర్థం చేసుకోవచ్చని, వారు తెలంగాణ కోసం ఎంతో కృషి చేసారని అన్నారు. నేటి యువత కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, సీఎంఓఏఐ సెక్రటరీ పైడీశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివై పిఎం ఆసిఫ్, హెచ్ ఓ డి లు, జీఎం కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కేంద్రంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు :

### - తెలంగాణ గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ

### - రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు

**నిర్మల్ సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ గర్వించే గొప్పనేత కొండా లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ సమీపంలో గల బాపూజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఉద్యమకారుడిగా, ప్రజాస్వామికవాదిగా, పీడిత ప్రజల పక్షపాతిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ఆయన జీవితం రేపటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట

**మందమర్రి, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క రైతు తమ విద్యుత్ మోటార్ల వద్ద కెపాసిటర్స్ బిగించుకోవాలని, విద్యుత్ మోటార్స్, కెపాసిటర్లపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ రాజశేఖర్, ఏఈ జయకృష్ణ, లైన్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, లైన్ మెన్లు శంకర్, రవీందర్, సతీష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి స్కీం పథకంలో అర్హులైన మహిళలకు ధ్రువపత్రాల పంపిణీ

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయా హస్తం గ్యారంటీలలో భాగంగా శుక్రవారం క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా మహాలక్ష్మి స్కీం పథకం ద్వారా అర్హులైన 10,729



మంది కీ ఎల్ పి జి సిలిండర్ సబ్సిడీ గ్యాస్ ధ్రువపత్రాలను అందజేయడం జరిగింది, అనంతరం పట్టణంలోని 12వ వార్డు, 1 వ వార్డు లో ఓపెన్ జిమ్ లకు శంకుస్థాపన చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె ఆరు గ్యారంటీ లు అమలు చేస్తారో లేదో అని అపోహలు ఉండే, నేను ఎంపి గా ఉన్నపుడు క్యాతన్పల్లి రైల్వే గేట్ వద్ద ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఆర్ఓబి ని మంజూరు చేశాను, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆర్ఓబి పనులు పూర్తి చేయలేదు, ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ ను సత్వరమే ఆర్ఓబి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలి,మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలు చేస్తున్నాం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి నెలకు 300 కోట్ల ను ఆర్టీసీకి కడుతుంది అని తెలిపారు, గ్యాస్ సబ్సిడీ లో లింక్ చేయని వారికి రాయితీ రావడంలేదని ఇబ్బందులు ఉన్నాయి, కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిని ఇటీవల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కలిసి సమస్యను వివరించాం త్వరలోనే అందరికీ మహాలక్ష్మి పథకం అందుతుంది. నేను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత క్యాతన మున్సిపాలిటీ లో 6,80 కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టాం, గత సర్కార్ హయం లో రోడ్లు,డ్రైనేజ్ లను ఏర్పాటు చేయకపోవడంతో మున్సిపాలిటీలో వాడలు అస్తవ్యంగా మారాయి,నేను ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక్కొక్కటిగా రోడ్లు డ్రైనేజీల నిర్మాణాలను చేపడుతున్నాం, మహిళల మేలు కోసమే కాంగ్రెస్ సర్కార్ పని చేస్తుంది, గత ప్రభుత్వం ఒక లక్ష రూపాయలను 5 దఫాలుగా రుణమాఫీ చేసింది, కాంగ్రెస్ సర్కార్ 2 లక్షలను ఒకేసారి రుణమాఫీ చేసింది,ఒక్కో నియోజకవర్గానికి 3 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయి, అర్హులైన పేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తం అని అన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, వివిధ వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాకా వెంకటస్వామి వర్ధంతి, జయంతిలు అధికారికంగా

**మందమర్రి టౌన్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్.**

దివంగత నేత గడ్డం వెంకటస్వామి కాకా జయంతి, వర్ధంతి లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకుడు సోత్కు సుదర్శన్ లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి ల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి సేవలను గుర్తించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. 70 సంవత్సరాల రాజకీయ జీవితంలో దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో కాకా వెంకటస్వామి ఆశీస్సులతో అనేకమంది ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలుపొందారని తెలిపారు. కాకా వెంకటస్వామి కుటుంబ సభ్యులు వారి బాటలోని నడుస్తూ, ప్రజల కోసం అనుక్షణం, అహర్నిశలు పాటుపడుతున్నారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, నేరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, కడారి జీవన్ కుమార్, ఎండి ఆఫీస్, కనకం రాజు, జమాల్పూర్ నర్సోజి, బూడిద శంకర్, సునీల్ కుమార్, కడలి శ్రీనివాసరావు, ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు గౌడ్, మంకు రమేష్, రాయబారపు కిరణ్, అందుగుల లక్ష్మణ్, రాజేష్, సామ్యూల్, అంజి, మణిదీప్, ఐలయ్య లు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకున్నప్పుడే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటుంది-ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్

**ముధోల్,సెప్టెంబర్ 27,సూర్య మేజర్ న్యూస్**

పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు.నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని ఐ.సీ.డీ.ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పశుపతినాథ్ శివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన పోషన్ అభియాన్



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు.గర్భిణీలు మంచి పోషకాలు కలిగిన,ఆహారం తీసుకున్నప్పుడే, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా ఉంటుందని అన్నారు.తప్పనిసరిగా ఆకు కూరలు,తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్నపౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంగన్వాడీ సిబ్బంది కృషి అభినందనీయం అన్నారు.ఐసీడీఎస్ అధ్వర్యంలో సుమారు 100 రకాల పౌష్టిక ఆహార పదార్థాలు అంగన్ వాడి టీచర్లు తయారు చేసి ప్రదర్శనలో ఉంచారు. ఈ పదార్థాల ప్రదర్శనను తిలకించి, ఎమ్మెల్యే రుచి చూశారు. అంగన్ వాడి టీచర్స్ తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అంగన్ వాడి సెంటర్ల అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి వచ్చిన ప్రతి మహిళకు అత్యధిక పోషక విలువలు కలిగిన లడ్డుల ప్యాకెట్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీకాంత్,సిడిపిఓ సరోజిని,ఐసిడిఎస్ సీనియర్ అసిస్టెంట్ విజయ్,ఎంపిడిఓ శివ కుమార్,మండల బిజెపి అధ్యక్షుడు కోరి పోతన్న,నాయకులు నర్సాగౌడ్,రోళ్ల రమేష్,తాటివార్ రమేష్,దశరథ్,దేవోజి భూమేష్, సతీష్ రెడ్డి, పోత న్న, సంతోష్, శ్రీనివాస్,అంగన్వాడీ సిబ్బంది,గర్భిణీ స్త్రీలు, తదితరులు,పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 27, సూర్య మేజర్ న్యూస్**

ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలను క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక శిశు మందిర్ పాఠశాల ఆవరణలో రామకృష్ణాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్, ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్, మందమర్రి ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ కొమరం భీం జిల్లా వాకిడి మండలం కేంద్రంలో 1915 సెప్టెంబర్ 27న జన్మించడం జరిగింది, న్యాయవాద విద్యా అభ్యసించి నిజం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటంలో పాల్గొన్నారు, తెలంగాణ విముక్తి పోరాటంలో చురుగ్గా పాల్గొన్నారు తొలి ఎన్నికల్లో అసిఫాబాద్ నుంచి శాసనసభకు ఎన్నికై శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా క్యాబినెట్లో అనేక శాఖలకు మంత్రిగా పనిచేశారు 1969 తెలంగాణ తొలి దశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు తన పేరు మీద లక్ష్మణ్ సేవా సాధన అని స్వచ్ఛంద సంస్థను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రారంభించిన కేసీఆర్ కు తన తోడ్పాటు అందించి సచివాలయం ఎదురుగా ఉన్న తన సొంత నివాసాన్ని తెలంగాణ రాష్ట్ర సాధన ప్రధాన కార్యాలయం గా ఇచ్చారు, ఆ వేదికగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కెసిఆర్ తెలంగాణ ఉద్యమం కొనసాగించారు, అంతటి గొప్ప మహనీయుడిని చరిత్ర ఎన్నడు మర్చిపోకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ను విద్యార్థులకు పాఠ్యాంశంలో చేర్చాలని డిమాండ్ చేశారు అదేవిధంగా మంచిర్యాల జిల్లాకు కొండ లక్ష్మణ్ బాపూజీ జిల్లా నామకరణం చేయాలని సభా ముఖంగా వక్తలు డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వనం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఆడేపు తిరుపతి, కోశాధికారి వేముల వెంకటేశం, ఇతర సభ్యులు వేముల అశోక్, వెంకటస్వామి, ఇతర సభ్యులు పాల్గొన్నారు.